

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బావిలో పడి ఆశా వర్కర్ మృతి

**నవాబుపేట డిసెంబరు 23,ప్రభాతవార్త :** బావిలో పడి ఆశా వర్కర్ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చిట్టిగిద్దలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చాకలి అనిత (41) ఆశా వర్కర్‌గా విదులు నిర్వహిస్తోంది. ఆమె కూతురు విషయంలో మనస్థాపం చెంది జీవితంపై విరక్తితో వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. కూతురు భర్త ఆకాల మరణం చెందడంతో అనిత భాదపడుతూ ఆమె సెల్‌ఫోన్‌లో ఆత్మహత్య చేసుకుని తనువు చాలిస్తు న్నట్లు సమాచానాన్ని పొందుపరిచి తాను నిర్ణహించుకున్న వ్యవసాయ బావి వద్దకు చేరుకుని బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త శ్యాంసుందర్ తన సెల్‌ఫోన్ ద్వారా ఆమెకు ఫోన్ చేయడంతో ఆమె ఫోన్ ఇంట్లోనే రింగ్ కావడంతో ఫోన్‌లో ఉన్న సమాచారాన్ని తెలుసుకుని ఆచూకీ కోసం గాలిస్తుండగా ఆమె వ్యవసాయ బావిలో శవమై కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అంధించారు. వెంటనే ఎస్ఐ అరుణ్‌కుమార్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరనించారు . కేసుమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీపాద నాయక్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌లకు శంషాబాద్ విమానాశ్రయంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, షాద్ నగర్ బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్ భాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, అత్తాపురం మహేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మిద్దె గణేష్ స్వాగతం పలికారు.



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ నాయకులు

## అభయహస్తం.. నిరుపేదలకు ఆపన్నహస్తం

### ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



బండకుంట తండాలో గిరిజన మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

**నందిగామ, డిసెంబరు 23,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయాస్తం పథకంలో భాగంగా సోమవారం నందిగామ మండలం బండగుంట తండాలోఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం మధ్యాహ్నం తండాలోని నిరుపేదగిరిజన మహిళ నాను ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని,గిరిజన సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.ఇల్లు లేని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను విడతల వారీగా అమలు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యయంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తేజసింగ్, పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు జే సుదర్శన్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు,తడకల జంగయ్య ,బాలరాజు, కే శ్రీను నాయక్, పీరియా,లింగం, బద్రు, బాలు, గోదా,రత్నమ్మ,జంకు, తులసి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# లీడర్ల పైరవీలువద్దు.. అధికారుల చుట్టూ తిరగొద్దు

### పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే
### కమ్మదనంలో సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** ఇందిరమ్మ ఇళ్ల కోసం లీడర్ల పైరవీలు అవసరం లేదని, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు కొట్టాల్సిన అవసరం కూడా లేదని రేవంతర్ రెడ్డి సర్కారు గ్రామాల్లో అర్హులైన నిరుపేదల గుర్తింపు కోసమే ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని ఎంతో పారదర్శకంగా చేపట్టిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం గ్రామంలో ఎంపీడీవో బన్సీలాల్, తదితర అధికారులతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను స్వయంగా కలుసుకొని వారి మొర ఆలకించారు. గ్రామంలో బేకారి సుజాత అనే మహిళ మరుగు దొడ్డిలో నివాసం ఉంటున్న పరిస్థితిని స్వయంగా చూసి ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కళావతమ్మ అనే మరో మహిళకు ఇద్దరు కుమారులు ఉన్నారని, ఇల్లు లేక తన బిడ్డల పెళ్లిళ్లు కావడం లేదని ఎమ్మెల్యే ముందు ఆమె వాపోయింది. ఈ పరిస్థితులను చూసి చలించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ గృహాల సర్వేల్లో అర్హులైన ఇలాంటి నిరుపేదలకు ఖచ్చితంగా పథకం వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీవో బన్సీలాల్‌ను ఆదేశించారు.

**పదేళ్లలో ప్రగతి ఇదేనా..?**

గత పదేళ్ల పాలనలో పేదల పరిస్థితులు ఆనాటి ప్రభుత్వానికి కనిపించలేదా అని ఎమ్మెల్యే శంకర్ విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా గ్రామాల్లో పేదలకు ఇవ్వలేదని, ఎలాంటి సాయం చేయలేదని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాయం అందుతుందని అన్నారు. నేడు ప్రభుత్వమే గ్రామాల్లో ప్రజల వద్దకు వచ్చి ప్రత్యేకంగా సర్వేలు చేపట్టి ఇళ్ల కోసం సాయం చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రజలు సర్వేలకు సహకరించి పూర్తి వివరాలు తెలియజేయాలని కోరారు. గ్రామ నాయకుడు నవీన్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ సర్వర్ పాషా, బచ్చలి నరేష్, మురళీ మోహన్ (అప్పి), సంగెం ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

## సమస్యల సత్వర పరిష్కారం కోసంమే ప్రజావాణి

### 92 ఫిర్యాదులు : కలెక్టర్ నారాయణరెడ్డి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాయ సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (92) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా అధికారులు అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ శాఖ(57), పిడి హౌసింగ్(19), డిపివో(7), లోకల్ బాడిస్(3). ఎంపిడివో(1), శేరిలింగంపల్లి మున్సిపాలిటీ(1), ఏడి సర్వే ల్యాండ్ (2), ఎంప్లాయిమెంట్(1), వైద్యఆరోగ్యశాఖ(1), మొత్తం 92 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణ, సామరస్యతో మెలగాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### ఈడెన్ ప్లాజాలో ప్రభుత్వం క్రిస్టమస్ విందు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**షాద్‌నగర్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రిస్టమస్ పండగను పురస్కరించుకొని షాద్‌నగర్ ఈడెన్‌ప్లాజీలో తెలంగాణ ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన క్రిస్టమస్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితరులు హాజరయ్యారు. క్రిస్టమస్ పం డగను పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గ పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ ప్రభుత్వం క్రిస్టమస్ విందుకు హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు. దేవుడి కృప వలన ప్రజలందరు సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించి క్రిస్టమస్ పండగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు. పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి దాస్, టిమోతి, కృష్ణ, జోసెఫ్, థామస్, ఉప తహాసీల్దార్ ఆనంద్ సింగ్, నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, సుదీర్, కొప్పునూరి ప్రవీణ్, నరేష్, నెహ్రూ నాయక్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహేశ్వరం మండలంలోని తుమ్మలూర్‌లో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న మధ్యాహ్న భోజన పథకం క్రింద అందుతున్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్, పాఠాల గురించి, మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు సరిపోయినంత మొత్తంలో వంట చేయాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. రుచికరంగా ఆహారం ఉండాలని అక్కడ ఉన్న సిబ్బందిరి, ఉపాధ్యాయులకు ఆదేశించారు. అంతకుముందు మండలంలోని తుమ్మలూర్ నుండి మహేశ్వరం మరకు మంజూరైనటువంటి ఆర్అండ్‌బి బీటీ రోడ్డును ఆమె స్థానిక నాయకులకు, కార్యకర్తలతో కలిసి తనిఖీ చేశారు. మండల పరిషత్ అభి వృద్ధి అధికారి పి.శైలజా రెడ్డి, తుమ్మలూర్ పంచాయతీ కార్యదర్శి అలివేలు, తుమ్మలూర్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.



పాఠశాలలో మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణిలో మొత్తం 114 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి వారి పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజ న్ల, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్ లో వివరాలను పొందుపర్చాలని తెలిపారు. క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తు దారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సోదర భావంతో క్రిస్మస్ జరుపుకోవాలి

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పరిగి రూరల్,డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డ లో స్మృర్ణఫెయిత్ చర్చ్ లో అధికారికంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ సోదరుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, క్రిస్టియన్ సోదరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అభివృద్ధికి, సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో గల క్రిస్టియన్ చర్చల అభివృద్ధికి, ఆస్తుల పరిరక్షణకు తన వంతు కృషి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ పవార్, కౌన్సిలర్లు, అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమిలో ఆక్రమణపై ముత్యాలు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని ప్రభుత్వభూమిలో ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ కీసర ఆర్‌డిఓ సైదులుకు ఫిర్యాదు చేశారు. కొండాపూర్ సర్వేన ంబర్ 257 లోని ప్రభుత్వభూమిలో కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో రైల్వేవంతెనలో దుకాణాలు, ఇండ్లు కోల్పోయిన బాధితులకు కొండాపూర్ ప్రభుత్వభూమిలో 60 గజాల స్థలాల చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చారని, ఇక్కడ ఆక్రమణలను అరికట్టి ఆర్‌ఓబీ బాధితులకు స్థలాలు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ముత్యాలుయాదవ్ ఆర్‌డిఓకు వినతిపత్ర ం అందజేశారు.

# యేసు జననం ప్రపంచానికే మార్గదర్శకం



హాజరైన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు

**మహేశ్వరం, డిసెంబర్ 23,ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జననం ప్రపంచానికే మార్గదర్శకమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచెన్ గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన క్రిస్మస్ వేడుకలలో ప్రముఖ ప్రసంగీకులు డాక్టర్ ఎడ్గార్ సాతులూరితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం ఒకటేనని కాంగ్రెస్ పార్టీ నమ్ముతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కులం మతం లేదని ఆయన తెలిపారు. కుల మతాలకతీతంగా జాతి సర్వ బౌమతానికి నిదర్శనం ఈ క్రిస్మస్ వేడుకలని ఆయన పేర్కొన్నారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించేందుకు పాస్టర్లు కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. క్రిస్టియన్ వేడుకల లాగానే హిందూ, ముస్లింల పండుగలను కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమస్యలు లేని మహేశ్వరం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యయమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఒక లక్ష మంది వరకు లీడ్ ఇండియా ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక లక్ష సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సబ్బండ వర్గాల సంక్షేమాన్ని కోరుకునేది క్రిస్మస్ పండుగ అని ఆయన అన్నారు. అన్ని కులాల మతాల సమ్మేళనమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి జంగారెడ్డి, నాయకులు ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,క్రిస్మస్ సంబరాల కోఆర్డినేటర్ సాయిలు, ఇజ్రాయిల్, వత్తుల రఘుపతి, సమత, అరుణ జ్యోతి, కాకి ఈశ్వర్, లాజర్, ఆవుల యాదయ్య వివిధ పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అక్రమంగా కలపను నిల్వ చేసిన దృశ్యం

## జోరుగా కలప అక్రమ దందా

### పట్టించుకోని అధికారులు

**పరిగి రూరల్,డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పరిగి నియోజకవర్గంలో జోరుగా కలప వ్యాపారం జోరుగా నడుస్తుంది. వేప, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేసి వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా కలప వ్యాపారులు పెరిగిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. పరిగి నియోజకవర్గంలో దోమ మండలం చుట్టు ప్రాంతాల్లో చెట్లను నరికి గడిసింగాపూర్, పరిగి మీదుగా అధిక టన్నుల కొద్దీ కలపతో రాత్రి సమయాల్లో లారీలలో తరలిస్తున్నారు. అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అట విశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారుల కనుసైగల్లో జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోందనే ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా.. అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా దాడులు చేసి, కేసులు నమోదు చేస్తూ.. పెద్ద ఎత్తున కలపను పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇంతా జరుగుతున్నా అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు మేలుకోకుంటే భవిష్యత్తులో ఎన్ని మొక్కలు నాటినా వృధా అవుతుందనే పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైన సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కలప నరికివేత, రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆధ్యాత్మిక ధ్యానంతోనే ఆనందమయ జీవితం



ధ్యాన వేడుకల్లో మాట్లాడుతున్న పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి

**కడ్తాల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక ధ్యానంతోనే ఆనందమయ జీవితం సాధ్యమని, మానసిక ఒత్తిడి దూరమవు తుందని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, అన్నారు. సోమవారం పత్రీజీ ధ్యాన యాగం వేడుకల్లో భాగంగా 3వ రోజు ఉదయం 5 గంటల నుంచి 8 : 30, నిమిషాల వరకు సంగీత ధ్యానం, పత్రీజీ విడియో సందేశం, సంగీత వేణునాథ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. పత్రీజీ ధ్యాన యాగం వేడుకలకు హాజరైన ప్రముఖులకు ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు సన్మానించి మెమోంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు రోజుకు ఒక గంట ధ్యానం చేసిన వ్యక్తి ఆనందమయ జీవితం, ఆరోగ్యంగా బ్రతకవచ్చునని, బ్రహ్మజ్ఞానం తెలిసిన వాడే బ్రహ్మర్షి అని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు కార్యక్రమాల్లో భాగంగా నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు పిరమిడ్ మాస్టర్స్, గురువుల ధ్యాన ప్రవచనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ గోపాల్ హనుమంతరాజ్ రాంబాబు, దామోదర్, సాంబశివరావు, నిర్మలా దేవి, లక్ష్మి, మాధవి, పిరమిడ్ మాస్టర్స్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.


ట్రాక్టర్‌పై కలెక్టరేట్‌కు వెళ్తూ నిరసన వ్యక్తం చేస్తున్న సుదర్శన్‌రెడ్డి

## రైతుబుుణమాఫీ అమలు చేయాలని నిరసన

**ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గంలోని రైతులకు పూర్తిస్థాయిలో రైతు బుుణమాఫీ అమలు చేయాలని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్ నుంచి శామీర్‌పేట్ అంతాయపల్లిలోని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వరకు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ట్రాక్టర్‌పై రైతులు వెళ్లి నిరసన తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాళ వేసి నివాళులు అర్పించి రైతు బుుణమాఫీపై కాంగ్రెస్ సర్కార్ వైఖరిని ఎండగడుతూ బుుణమాఫీ అమలు చేయాలంటూ జైజవాన్, జైకిసాన్ నినాదాలు చేశారు. సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సుదర్శన్‌రెడ్డి బిజెపి నాయకులు, రైతులతో కలిసి ట్రాక్టర్‌పై ప్రయాణించి తన నిరసనను వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన బుుణమాఫీ వాగ్దానాన్ని బుట్టదాఖలు చేసిందని ఆయన విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలో కేవలం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే బుుణమాఫీ జరిగిందని, 1,200 మంది రైతులు ఉన్న ఘట్‌కేసర్ సహకార సంఘంలో ఒక్కరికి కూడా బుుణమాఫీ చేయలేదన్నారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సహకార సంఘం డైరక్టర్ జిల్లాల పోచిరెడ్డి, ఎస్‌సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కప్పరగల్ల కరుణాకర్, కిసాన్‌మోర్చ నాయకులు నర్సింహ్మాయాదవ్, బాలరాజుయాదవ్, జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, మధుసూధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పద్మారెడ్డి, మహేశ్, మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 23, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన విధంగ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు రైతులతో కలిసి రుణమాఫీ హామీని విస్మరించారని ట్రాక్టర్‌పై రైతులతో నిరసనలు తెలుపుతూ విచ్చేసి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగ బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవం పట్ల రైతులకు శుభాకాంక్షలు ముందుగా తెలియజేశారు. రాష్ట్రప్రభుత్వ రైతులకు ఇచ్చిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండ బుట్టదాఖలు చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొందరికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నట్లు ఆయన విమర్శించారు. జిల్లాలో కూడ చాలా మంది రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, ఘట్‌కేసర్ సొసైటీలో ఒక్క రైతుకు కూడ రుణమాఫీ కాలేదని ఇదేమి ప్రభుత్వం అని ఆయన విమర్శించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం డైరక్టర్ జిల్లాల పోచిరెడ్డి, జిల్లా ఎస్‌మోర్చ అధ్యక్షులు కరుణాకర్, రైతులు మహిపాల్‌రెడ్డి, బాలరాజు యాదవ్, నర్సింహ్మలుయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పద్మరెడ్డి, మల్లేశ్, మహేశ్, పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు నిర్మాణం..విస్తరణ పనులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 23, ప్రభాతవార్త**

నగరంలోని ప్యారడైజ్ నుంచి తూంకుంట శివారు శామీర్‌పేట ఓఆర్ఆర్ సర్కిల్ వరకు ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు నిర్మాణం కోసం జరుగుతున్న భూసేకరణ, స్థల వివరాల సేకరణ సర్వేలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. సోమవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని శామీర్‌పేట మండలం తూంకుంట, అల్వాల్ పరిధిలోని లోతుకుంట ప్రాంతాల్లో రాజీవ్‌రహదారికి ఇరువైపుల ఉన్న ఇళ్ల స్థలాలు, భూములను భూసేకరణకు సంబంధించి జరుగుతున్న సర్వేలను ఆయన ఇన్‌చార్జి డిఆర్‌ఓ శంకర్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. భూములు, ఇళ్లు, దుఖాణసముదాయాలు ఎలివేటెడ్ రోడ్డు ఏర్పాటుకు రోడ్డు వెడల్పులో భూములు,స్థలాలు, భవనాలు కోల్పోతున్న వాటిని, ఆ యజమానుల నుంచి వివరాల సేకరణ కోసం ఇంటింటా సర్వేలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు కింద నిర్మాణాలు కోల్పోతున్న వారి ఇంటి దస్తావేజులు, రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు, ఓటర్‌ఐడి కార్డులను పరిశీలించారు. భూసేకరణకు సంబంధిత వివరాల సేకరణ గురించి అడికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దీనిలో పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. తూంకుంటలో రోడ్డు వెడల్పు నిర్మాణం కోసం ముందస్తుగా భూసేకరణకు సర్వేలు, యజమానుల వివరాల సేకరణలు జోరుగా సాగుతున్నాయి. రెవెన్యూ, సర్వే, హెచ్ఎండిఎ సంబంధిత అధికారులు రోడ్డు వెడల్పు సర్వే కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## కలెక్టరేట్ ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటవార్పు కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 23, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం గేట్ ముందు రోడ్డులో జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసనలు తెలుపుతూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సమ్మెలో భాగంగ వంటవార్పు వినూత్న తీరులో కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తూ జిల్లా సమగ్ర ఉద్యోగుల గోడును ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఫణికుమార్, ఉపాధ్యక్షులు దేదీప్య, కోశాధికారి మల్లేశం, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి**

**తాండూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** శాంతికి చిహ్నం ఏసుప్రభు అని ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సోమవారం తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలేస్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మత పెద్దలు ఏసుక్రీస్తు నామతంలో భక్తి ప్రవచనాలను వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాంతికి చిహ్నమే ఏసుప్రభు అని అన్నారు. కులమతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. అందరి సహకారంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ఏర్పడిందని గుర్తు చేశారు. తాండూరు శిథిలావస్తలో ఉన్న చర్చీలను గుర్తించి మరమ్మత్తులు నిర్వహించేందకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన

**తాండూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి మంచి స్పందన లభించింది. సోమవారం బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ జన్మదినాన్ని పురష్కరించుకొని బిసి సంఘం నేతలు తాండూరు పట్టణంలోని ఎంపిటి ఫంక్షన్ హాల్‌లో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. గ్లోబల్ యువతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 300మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. మరోవైపు రాజ్‌కుమార్ జన్మదినాన్ని పురష్కరించుకొని పలువురు పట్టణ ప్రముఖులు, బిసి సంఘం నేతలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

### సినీనటుడు అల్లు అర్జున్ సిఎంకు క్షమాపణ చెప్పాలి

### టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 23, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగ ఖండిస్తున్నట్లు, వెంటనే మంత్రి పదవి నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఆయనతో పాటు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు కూడ తీవ్రంగ ఖండించారు. సోమవారం మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా విలేకరుల సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగ పార్లమెంట్‌లో వ్యాఖ్యలు చేయటం దారుణమని అన్నారు. అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, ఎంపి సభ్యత్వాన్ని కూడ రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సినీనటుడు అల్లు అర్జున్ తీరును తీవ్రంగ ఖండిస్తున్నట్లు, సిఎం రేవంత్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాల ని, బాధిత కుటుంబాన్ని ఆదుకోకుండ, పరామర్శించకుండ ప్రెస్‌మీట్‌లో తనకు సంబంధం లేనట్లుగా మాట్లాడటం శోచనీయమని తోటకూర వజ్రేశ్‌యాదవ్, ఎం.సుధీర్‌రెడ్డి, ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు విమర్శించారు. మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వి.మహేశ్‌గౌడ్, మున్సిపాల్టీల, మండ


సమావేశంలో మాట్లాడుతున్న వజ్రేశ్‌యాదవ్, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎం,సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి

లాల కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, ఎస్.శ్రీనివాస్‌యాదవ్, రమణారెడ్డి, టి.రవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎం.రామారావు, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కర్రె రాజేశ్, ఎం.ముత్యాలుయాదవ్, నాయకులు ఊరడి వెంకటేశ, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ప్రధాని దివంగత పివి నర్సింహ్మారావు వర్ధంతి..నివాళులు**

భారత మాజీ ప్రధాని దివంగత పివి నర్సింహ్మారావు వర్ధంతి సందర్భంగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. సోమవారం పివి నర్సింహ్మారావు వర్ధంతి సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం, సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షులు వి.మహేశ్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, వై.శంకర్‌గౌడ్, పలువురు మరి కొందరు కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.


మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

## ఎయిర్ పోర్టు లోని అమర రాజా కంపెనీలో అగ్ని ప్రమాదం

**మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది**

**శంషాబాద్. డిసెంబర్ 23. ప్రభాతవార్త.** శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆవరణలో ఉన్న అమరరాజా కంపెనీలో సోమవారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. నో హోటల్ సమీపంలో అమర రాజా కంపెనీ పనులు కొనసాగుతున్నాయి. సోమవారం సాయంత్రం ఆ కంపెనీలో వెల్డింగ్ పనులు జరుగుతుండగా ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. వెల్డింగ్ చేయడం ద్వారా వచ్చిన నిప్పు కనికలు ప్లైవుడ్ పై పడడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తుంది. వెంటనే అమర రాజా కంపెనీ సిబ్బందితోపాటు ఫైర్ ఇంజన్ల ద్వారా మంటలను ఆర్పారు. పెద్ద ఎత్తున మంటలు చెలరేగినప్పటికీ వెంటనే వాటిని అదుపులోకి తీసుకువచ్చారు.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం చేగూరు లోని కన్హా శాంతి వనంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఈ నెల 25, 26వ తేదీల్లో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ జిల్లా పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉప రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు తమకు కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరాసిపేట్‌లో అంతర్జాతీయ రైతు దినోత్సవం

**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త**

బొమ్మరాసిపేట్ గ్రామంలో కెనరా బ్యాంకు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమం ఘనంగ జరిగింది. సోమవారం శామీర్‌పేట మండలం బొమ్మరాసిపేట్ గ్రామంలో అంతర్జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమం జరిగింది. దీనిలో రైతులకు పంటల సాగుపై, బ్యాంకుల రుణాలు, వ్యవసాయ పరికరాలు, పనిముట్ట వాడకంపై రైతులకు పలు అంశాలపై మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రమేశ్, వ్యవసాయ విస్తరణ అధికారి రవియాదవ్‌లు రైతులుకు అవగాహన కల్పించారు.ఏ కాలంలో ఏ పంటలు వేయాలని, ఎరువులు, మందులు వాడకంపై వారు రైతులకు వివరించారు. అదే విధంగ రైతులకు రుణాలకు సంబంధించి కెనరా బ్యాంకు సంబంధిత అధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు అధికారులు లక్ష్మికాంత్‌రెడ్డి, సతీష్‌లు, శామీర్‌పేట కెనరాబ్యాంకు మేనేజర్ సాగర్‌లు రైతులకు సూచించారు. బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతి రైతు బ్యాంకులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సైబర్ మోసాల పట్ల ప్రజలకు బ్యాంకు మేనేజర్ అవగాహన కల్పించారు. దీనిలో శామీర్‌పేట సిఎఫ్ఎల్ ఇ.జ్యోతి, ఎం.శ్రీకాంత్, జి.సౌందర్య, గ్రామ రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా, అటల్ పెన్షన్ యోజన పలు పథకాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులకు సూచించారు.

## కేంద్ర మంత్రి అమిత్‌షా తీరును ఖండిస్తూ నేడు తూంకుంటలో అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం

**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త**

కేంద్ర మంత్రి అమిత్‌షా తీరును ఖండిస్తూ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11గంటలకు తూంకుంటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఆ తరువాత కలెక్టరేట్‌కు ర్యాలీగ వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేయటం జరుగుతుందని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ నాయకులు పాల్గొనటం జరుగుతుందన్నారు. తూంకుంట నుంచి జిల్లా కలెక్టరేట్‌కు కాంగ్రెస్ నాయకులు వెళ్లి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించనున్నట్లు తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పలు మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొననున్నట్లు జైపాల్‌రెడ్డి వివరించారు.

## కళ్యాణ మండపం శంకుస్థాపనకు ఎంపీకి ఆహ్వానం

**ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో నిర్మించనున్న కళ్యాణమండపం శంకుస్థాపనకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆహ్వానించారు. ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయ అభివృద్దిలో భాగంగా ఈనెల 25న ఆలయ ప్రాంగణంలో స్వామి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్‌లు ఎంపీ నివాసానికి వెళ్లి మండపం భూమిపూజ కార్యక్రమానికి విచ్చేయాలని కోరారు. ఆలయాన్ని దాతల సహకారంతో వివిధ దశల వారిగా అభివృద్ధి చేస్తున్నామని వారు ఎంపీకి వివరించారు.


ఏసిబి అధికారులకు పట్టుబడిన ఏఓ, సీనియర్ అసిస్టెంట్

## తాండూరులో ఏసిబి దాడులు

**రూ.5లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన**

**సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ దానయ్య, సీనియర్ అసిస్టెంట్ మాణిక్‌రావు**

**తాండూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో సబ్ డివిజన్‌లో ఏసీబి దాడులు తీవ్ర కలకలం రేపింది. తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ దానయ్య, సీనియర్ అసిస్టెంట్ మాణిక్‌రావులు భూవివాదం కేసులో రూ. 5లక్షల లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డారు. కోడంగల్ నియోజకవర్గం దుద్యాల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు భూమి విషయంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు సమాచారం. సోమవారం బాధితుడి నుండి లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. ఇంకా పూర్తి వివరాలను అధికారులు వెల్లడించలేదు.

## నేనున్నా..అధైర్య పడొద్దూ..

**-ఫార్మా బాధిత రైతులకు భరోసా ఇచ్చిన ఎంపీ డీ.కే.అరుణ**

**దుద్యాల,డిసెంబర్ 23, ప్రభాతవార్త:** రైతులు అధైర్య పడొద్దని, మీకు నేనున్నానని ఎంపీ డీ.కే.అరుణ అన్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గం లగచర్ల బాధిత రైతులను ఆమె పరామర్శించారు. భారీ కాన్వాయ్‌తో లగచర్లకు చేరుకొని రైతులు, వారి కుటుంబాలను పరామర్శించారు. లగఛర్ల ఘటన ఉద్రిక్తత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బాధిత రైతులను అరెస్ట్ చేసిన పరిస్థితులు, పోలీసులు వ్యవహరించిన తీరు ఎంపీ డీకె అరుణ అడిగి తెలుసుకున్నారు. లగచర్ల ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆవేదనకు గురి చేసిందని ఎంపీ డీకే అరుణ అన్నారు. లగచర్ల తో పాటు పరిసర తండాలలో భూములు సేకరించి ఫార్మా పెట్టాలని చూసారని ఆమె పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇక్కడి రైతులు మా భూములు ఇవ్వాలని చాలా రోజులుగా ధర్నాలు చేశారని తెలిపారు. లగచర్ల ఘటన తర్వాత అధర్మంగా రాత్రికి రాత్రి దాడులు చేసి భయపెట్టి అరెస్ట్ చేశారని, అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా, అరెస్టులు చేసిన మా భూములు ఇవ్వబోమని పట్టుదలతో రైతులు ఉన్నారని తెలిపారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభిప్రాయాలు గౌరవించాలని, బలవంతంగా భూములు లాక్కోవడం సరికాదని తెలిఆపరు. ఫార్మా ఇండస్ట్రీ రావడం ముఖ్యం కాదని, రైతులు, వారు నమ్ముకున్న భూములు ముఖ్యమని గుర్తించాలని అన్నారు. కాంపెనీ లకు లబ్ది చేకూర్చాలని రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఆమె ప్రభుత్వానికి సూచించారు. మారుమూల గ్రామాల్లో ఫార్మా పెడితే ఇక్కడి ప్రజలకు ఒరిగేది ఏమి లేదని అన్నారు. భూములు ఇవ్వము అన్నందుకు సర్కారు రైతుల ు కొట్టి పీడించిన తీరు సహించరానిదని పేర్కొన్నారు. ఒక ప్రయివేట్ కంపెనీ కోసం అమాయక రైతులను ఇబ్బందులు పెట్టడం సరైంది కాదన్నారు. ఒక ప్రయివేట్ కంపెనీ కోసం ఓట్లేసిన గెలిపించిన రైతులను కొట్టిస్తారా అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. లగచర్ల ఘటనలో 57 మందిలో 24 మంది విడుదల అయ్యారని, మరో 15 మందికి కుడా బెయిల్ వచ్చేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలోనే లగచర్ల రైతుల ు కలిసి భరోసా ఇద్దామంటే...తనను రానియ్యకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. తాను లగచర్ల వస్తే ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకంత భయం అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా బాధిత రైతులతో పాటు ప్రతాప్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, శ్రీనివాస్, బాబయ్య నాయుడు, నాగురావు, కళిగే విజయ్ కుమార్, తమ్మళి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి కబ్జాకు పాల్పడలేదు

**-కావాలనే తన తప్పుడు ఆరోపణలు : ప్రదీప్ రెడ్డి**

**అత్తాపూర్ డిసెంబరు23,ప్రభాతవార్త :** తన స్థలంలోనే నిర్మాణాలు చేపడుతానని ఎలాంటి కబ్జా చేయలేదని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఉప్పర్‌పల్లి లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...ప్లాట్ 6 తన సొంత స్థలం అన్ని అది ఎవ్వరి పేరు మీద లేదని తన స్థలంలో తను నిర్మాణాలు చేపడుతున్నామని కావాలని ఇంద్రపాల్ రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.మీము ఎలాంటి రోడ్డు కబ్జా చేయలేదని అన్ని అనుమతులతో షెడ్డును నిర్మిస్తున్నామని అధికారులు కూడా సర్వే చేసుకోవచ్చని అన్నారు.ఇంద్రపాల్ రెడ్డికి సంబంధం లేకుండా మా విషయంలోకి వచ్చి తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాత్రి సమయంలో ఆయన తమతో గొడవ దిగడమే కాకుండా భయబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.తనకు ఎలాంటి హని జరిగిన అది ఇంద్రపాల్ రెడ్డిదే బాధ్యతని తనకు ఆయన నుండి ప్రాణహని ఉందని వాపోయారు.తనకు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయని చెప్పుతున్నాడని తనకు వారు బంధువులు మాత్రమేనని నాకు ప్రజాప్రతినిధులతో ఎలాంటి సబంధం లేదని అన్నారు.ఎవ్వరు ఎన్ని చేసిన తాము మాత్రం చట్టం ప్రకారం వెళ్తమని పేర్కొన్నారు.

## సంస్కృతి నైపుణ్యాభివృద్దిలో కోడ్‌ఉన్నతి మైలురాయి

**ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** విద్యార్థుకు నూతన సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను అందించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కోడ్‌ఉన్నతి కేంద్రం దోహదం చేస్తుందని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ప్రోగ్రామ్ మేనేజర్ ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో సోమవారం ఎస్‌ఏపి లాబ్స్ ఇండియా 'కోడ్ ఉన్నతి' కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సంస్థ సీఎస్‌ఆర్ ప్రాజెక్టు కింద ఉన్నతి కేంద్రాన్ని (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఎస్‌ఏపీ లాబ్స్ ఇండియా, ఎడ్యూనెట్ ఫౌండేషన్, టాస్క్‌లు సంయుక్తంగా ఇక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేశాయి.టాస్క్ రిలేషన్‌షిప్ మేనేజర్ నరేశ్, ఎడ్యూనెట్ ప్లేస్‌మెంట్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్, సంస్కృతి కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ల సి.జానకీరాములు, డాక్టర్ కె.శివకేశవరెడ్డి పాల్గొన్నారు.

## యువకులు మద్యానికి దూరంగా ఉండాలి

**-దిశ కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి**

వికారాబాద్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: యువత మద్యానికి బానిస కారాదని, మద్యపానం వల్ల వారి లక్ష్యాలను చేరుకోలేకపోతారని దిశ కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిద్దులూరు గ్రామంలో మద్యపాన నిషేధంపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానంగా యువకులు మద్యపానానికి బానిసలుగా మారుతూ, తమ ప్రాణాలను పోగొట్టుకోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా యువకులే ఉంటున్నారని, మృతుల్లో అత్యదికంగా మద్యం సేవించడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారుల విచారణలో తేలడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైన గొడవలు జరిగితే మద్యం సేవించడం వల్లనే యువత గొడవల్లో తలదూసురుస్తున్నారని అన్నారు. మద్యం సేవించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ, వారి జీవితాలని చీకటిమయం చేసుకుంటెన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలిసి తెలియని వయస్సులో యువత మద్యానికి బానిసై పలు నేరాలకు పాల్పడుతున్నారని, అన్నారు. మద్యానికి దూరంలో ఉంటూ వారి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ విషయమై తల్లిదండ్రులు టీనేజ్ పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, పిల్లలు ఎలాంటి వ్యక్తులతో స్నేహం చేస్తున్నారు..వారి దినచర్య ఎలా ఉందని గమనించాలని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో విచ్చలవిడిగా తాగుతూ రోడ్లపై వీరంగం సృష్టించి ప్రాణాల మీదికి తెచ్చుకోరాదని సూచించారు. తలనొప్పి టాబ్లెట్ దొరకని ఊరిలో కూడా ఎలాంటి మద్యం బాటిల్ అయినా లభించే దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. యువత తరచూ మద్యపానం సేవించడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, కాలేయ వ్యాధులు, మానసిక సమస్యలు వంటివి అనేక రోగాలు వస్తాయని తెలిపారు. మద్యం సేవించడం వల్ల కుటుంబంలో అనేక కలహాలు రావడం, ఒకరితో ఒకరు గొడవలు పడుతూ కుటుంబంలో చాలా సందర్భాల్లో ఎవరో ఒకరు ఆత్మహత్యలు చేసుకుని చనిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించడం వలన ఆర్థికంగా కూడా చిన్నాభిన్నమై ఎన్నో రకాల ఆర్థిక సమస్యల్ని ఎదుర్కొంటూ తినడానికి తిండి లేకుండా ప్రతి విషయానికి అప్పులు చేస్తూ అట్టడుగు స్థాయికి దిగజారుతారని అన్నారు. ప్రభుత్వాలు దీనిపైన ఎంత కఠినంగా వ్యవహరించిన ఏదో రకంగా గ్రామాల్లో మద్యం విక్రియస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలే అవగాహన పెంచుకుని మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛందంగా మద్య పాన నిషేదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్యాట శంకర్, యాదగిరి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**వికారాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** వికారాబాద్ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ జి.అరుణ తెలిపారు. ప్రయాణికులు సలహాలు, సూచనలు, ఫిర్యాదులను డయల్ యువర్ కార్యక్రమం ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రయాణికులకు మరిన్ని సేవలు అందించడం కోసం 9959226252 ఫోన్ నెంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట డిసెంబర్ 23 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు సీఎం కప్ లో జిల్లా స్థాయిలో ఆడెందుకు ఉత్తీర్ణత సాధించారు. పరుగుల పందెంలో 1500 వందల మీటర్ల లో అక్షిత రెండవ స్థానంలో 800మీటర్ లో వర్షిత 600 ల మీటర్ లలో రెండవ స్థానంలో నీహారిక లు ఎన్నికయ్యారు. జిల్లాస్థాయిలో ఆడేందుకు ఎన్నికైన బాలికలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారత్నం, ఎంపీడీఓ రవి చంద్ర రెడ్డి,మండల విద్యాధికారి చంద్రశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం,ఆనంద్ బాబు, శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా సీమల రమేష్ కురుమకు నియామకం పత్రం అందజేత

**కేశంపేట డిసెంబర్ 23 ప్రభాతవార్త** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు సీమల రమేష్ కురుమ కు సోమవారం రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పట్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా నాకు ఇంత పెద్ద బాధ్యతలు అప్పజెప్పినందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నా బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించి అప్పజెప్పిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేర్చి తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి తెలంగాణ ఉద్యమకారుల అభ్యున్నతికి పాటుపడతానని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్, సెక్రటరీ నరసింహ చారి, ఆర్కే పాల్, రాంబాబు, తాండూరి గగన్ కుమార్, వెంగళ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కబ్జా కాపాడాలంటూ ప్రజావాణిలో ఇంద్రపాల్ రెడ్డి ఫిర్యాదు

**అత్తాపూర్ డిసెంబరు23,ప్రభాతవార్త :** రోడ్డు ఆక్రమించి షెడ్డు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సామ ఇంద్రపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సామ ఇంద్రపాల్ రెడ్డి ఇలిగల్ షెడ్,రోడ్డు కబ్జాపై డిసి రవి కుమార్ ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ....రాజేంద్రనగర్ మండలంలో ఉప్పరపల్లి గ్రామంలో ప్లాట్ నెం 6 లో ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి రెసిడెన్షియల్ ఎయిర్‌లో ఆక్రమంగా షెడ్డు నిర్మిస్తూ 25 ఫిట్స్‌ల రోడ్డు కబ్జా చేశారని పేర్కొన్నారు.షెడ్ల నిర్మాణానికి పర్మిషన్స్ లేకుండా నిర్మిణం చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని శుక్రవారం అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆ నిర్మాణానికి జోనల్ కమిషనర్ పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారని అన్నారు.రాత్రి సమయంలో షెడ్డు నిర్మాణ చేపడుతున్నారని అప్పుడానికి ప్రయత్నం చేస్తే కొందరు వ్యక్తులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు.ప్లాట్ నెం 6కి సంబంధించిన ఇష్యూ కోర్టులో ఉండగా ప్రదీప్ రెడ్డి పనులు సాగిస్తున్నారని ఆ ప్లాట్‌కు అతను యాజమాని కాదని కబ్జా చేసి అసలైన యాజమానిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి షెడ్డు పనులు నిలిపివేసి ,రోడ్డు కబ్జాను కాపాడాలని డిమాండ్ చేశారు.

## బిజెపి 20 బూత్‌కమిటీల అధ్యక్షుల ఎంపిక

**ఘట్‌కేసర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని బిజెపి మేడ్చల్ రూరల్ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్‌రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో జరిగిన నూతన బూత్‌కమిటీల సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా 20 బూత్‌కమిటీల అధ్యక్షులను ఎంపిక చేసి వారిని శాలువాలతో సన్మానించారు. పార్టీ పటిష్టత కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులకు, బూత్‌కమిటీ బాధ్యులతకు ఆయన పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, మున్సిపల్ ఇంచార్జ్ ఎస్.వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండ్ల రామతీర్థగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, శక్తి కేంద్రాల ఇంచార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.




## మహిళలు ఆత్మస్థైర్యంతో ఎదగాలి

### వాయిస్ ఫర్ గర్ల్స్ అవగాహన ముగింపు

**మొయినాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త** : మహిళలు ఆత్మస్థైర్యంలో ఎదగాలని, అన్ని రంగాల్లో ముందుండాలి, భవిష్యత్‌లో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుంది, మహిళలుగా పుట్టినందుకు గర్వించాలని, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల శంకర్‌పల్లి మహిళ పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ పది రోజుల శిక్షణ శిభిరం నిర్వహించారు, సోవారం శిక్షణ శిభిరం ముగిస్తుండడంతో చివరి రోజు విద్యార్దులు పదిరోజుల్లో వారు నేర్చుకున్న వాటిని నృత్య, నాటక ప్రదర్శనల ద్వార ప్రతిభను ప్రదర్శించారు, ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ వాయిస్ ఫర్ గర్ల్స్ అవగాహన శిభిరాన్ని, 8వ తరగతి చదువుతున్న విద్యార్దులను తీసుకొని శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు, ఈ నెల 14 వ తేదిన ప్రారంభించి విద్యార్దులకు శిక్షణ శిభిరంలో విద్యార్దులకు జీవణ ప్రమాణాలు, మానసిక అభివృద్ధి, వ్యక్తిగత పరిశుభ్రతకు, వారి జీవణ నైపుణ్యాల పెంపుకు, సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు, ఈ శిక్షణ ముగింపు కార్యాక్రమానికి కోఆర్డినేటర్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ముఖ్య అతిధిగా బి. కృష్ణరెడ్డి, డైరెక్టర్ అఫ్ క్లాస్ వన్ స్టడీ సర్కిల్, పాల్గొన్నారు, 10 రోజులు శిక్షణ దృవీకరణ పత్రాలను బ్యాడ్జిలను ప్రిన్సిపాల్ చేతులమీదుగా విద్యా ర్దులకు అందజేశారు, విద్యార్దులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**కడ్తాల్, డిసెంబరు 23 ప్రభాతవార్త** : పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ పథకం గొప్ప వరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పేదింటి ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను రూపుమాపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీ మురక్ పథకాలతో ఎంతో లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముంతాజ్బేగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు మంజూరైన పేదింటి ఆడపడుచులకు ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులతో కలిసి లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ ముదిరాజ్, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ ముంతాజ్ బేగం, ఎంపిడిఓ సుజాత, ఏఎంసి డైరెక్టర్ నరేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌డ్డి, డిసిసి కార్యదర్శి బిక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్, ప్రభాకర్ రెడ్డి, అద్దాల రాములుగౌడ్, పోతుగంటి అశోక్, రాజేష్, రామచంద్రి నాయక్, జంగిర్ అలీ, యాదగిరి రెడ్డి, శేఖర్ గౌడ్, సుమన్, మలెమల్లేష్ గౌడ్, రామకృష్ణ, శబ్బు, రామ చంద్రినాయక్, హీరాసింగ్, రాజేందర్ గౌడ్, ఇమ్రాన్ బాబా, పట్టణ, మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి ప్రముఖుల ఘన నివాళి





మరియమ్మ పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి డిసెంబరు 23; ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల మెట్రో ఈవినింగ్ దినపత్రిక రిపోర్టర్ తక్కల్లపల్లి రాజేందర్ తల్లి తక్కెళ్ళపల్లి మరియమ్మ (58) ఆదివారం రాత్రి మృతిచెందారు. ఆదివారం ఉదయం నుంచి ఇంటిలో ఉన్న మరియమ్మ ఇంట్లోని పనులన్నీ చక్కదిద్ది రాత్రి భోజనం చేసిన అనంతరం తనకు కండ్లు తిరుగుతున్నాయని కుమారుడు రాజేందర్‌తో తెలిపారు. దీంతో హుటా హుటిన కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించి మరియమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తలకొండపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పాల్గొని రాజేందర్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్, గౌరవ అధ్యక్షు లు విష్ణువర్ధన్ యాదవ్, ఉపాధ్యక్షులు చప్పి డి తిరుపతి, జర్నలిస్టు నాయకులు చంద్రకుమార్ వెంకట్ రెడ్డి, మహేష్, గణేష్, యు టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కొమ్ము జంగయ్య, తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు జోలం జయ మ్మ వెంకటయ్య, మైసయ్య, లింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేన్ రెడ్డి, కాకి కృష్ణ, డేవిడ్, టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, సిపిఎం నాయకులు కొమ్ము చెన్నయ్య, దుబ్బ చెన్నయ్య, ఉన్నారు.

### అడవి పందిని బైక్‌తో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**మర్పల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త** : అడవి పందిని బైక్ ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలయాయి ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మర్పల్లి మండల కేంద్రంలో కోటమర్పల్లి గ్రామ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే కోటమర్పల్లి గ్రామానికి చెందిన భేగరి తుల్జారాం,కావలి నగేష్ లు ఆదివారం హైదారాబాద్ వెళ్లి రాత్రి సమయంలో బైక్ పై కోట మర్పల్లికి వస్తుండగా గ్రామా శివారులో అడవిపందిని ఢికొనడంతో వారు ఇరువురికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం నాడు నాగేష్ మృతి చెందాడు. కాగా మృత్యుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సంస్కతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాలుగోసారి హరిప్రసాద్‌రావు ఎన్నిక



అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం నియమాకం పత్రం చూపుతున్న హరిప్రసాద్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 23, ప్రభాత వార్త:** పోచారం సంస్కతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఒక్క ఓటు తేడాతో బెజ్జంకి హరిప్రసాద్‌రావు ఎన్నికయ్యారు. ఆదివారం అసోసియేషన్ ఎన్నికలు ఓంటింగ్ పద్దతి ద్వారా జరిగాయి. సాయంత్రం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగా రాత్రి పొద్దుపోయే వరకు కౌంటింగ్ కొనసాగింది. అధ్యక్ష పదవితో పాటు ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థుల భవిత ్వం నువ్వానేనా అన్నట్లు సాగింది. చివరికి ఒకే ఒక ఓటుతేడాతో అధ్యక్షుడిగా బి.హరిప్రసాద్‌రావు నాలుగోసారి గెలుపొందారు. తీవ్ర ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల కౌంటింగ్‌కు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సీఐ రాజు వర్మ ఆధ్వర్యం లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అసోసియేషన్ కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఇందీరా ప్రియదర్శిని, కోశాధికారిగా శశీధర్‌లాల్, సభ్యులుగా రోహిత్‌రావు, అనిల్ రెడ్డి, భాను ప్రసాద్, దీపక్ నాయక్, బిందుపాత్రో, పివి. సరిత, జిఎస్. ప్రతిభ, ప్రగతి ఎన్నికైనట్లు తెలిపారు.

**సంస్కతి టౌన్‌షిప్ ఓటర్లకు ధన్యవాదాలు: అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు**

సంస్కతి టౌన్‌షిప్ అసోసియేషన్ ఎన్నికల్లో మరోమారు తనను గెలిపించడం పట్ల ఓటర్లకు, శ్రేయేలాభిషులకు, కాలనీవాసులకు అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు దన్యవాదాలు తెలిపారు. తాను కాలనీ అభివృద్ధి కొరకు చేసిన సేవలకుగాను తిరిగి తనను గెలిపించారని అన్నారు. కాలనీ అభివృద్ధి కొరకు మరింత ఉత్సహంతో అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఎన్నికల ఫలితాల అనంతరం విలేకరుల సమావేశంలో వెల్లడించాడు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని వెల్స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. సోమవారం నాగర్‌కుంటలో వెల్స్పన్ ఫౌండేషన్, షాద్‌నగర్ ఏబీవీ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వవైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 120మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.... గామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వెల్స్పన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, బీసీఐ మేనేజర్ పవన్‌కుమార్, శిరీష, రమేష్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

## సృజనాత్మకతను వెలికితీయడానికే సైన్స్‌ఫేర్

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



సైన్స్ ఫేర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెర్ ఎంతగానో ఉపయోగపడుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడలో అక్షర టాలెంట్ స్కూల్‌లో సోమవారం నిర్వహించిన సైన్స్ ఫెర్‌లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....విజ్ఞాన ప్రదర్శనలతోనే విద్యార్థుల మేదస్సు పెంపొందుతుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దేశంలోనే అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి మానవుడు సాధించిన విజ్ఞానమేనన్నారు. మానవుడి బుద్ది వికాసానికి విజ్ఞాన శాస్త్రమన్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు విజ్ఞానంపై పట్టుసాధించాలన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, పాఠశాల కరస్పాండెంట్ రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు చేవెళ్ల స్వామి, రాఘవేందర్, కృష్ణగౌడ్, మహేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, భార్గవ్‌రామ్, వేణు, విద్యార్థులు ఉన్నారు.

## శ్రీనివాస రామానుజన్ దేశానికే ఆదర్శప్రాయుడు

### షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్



ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : శ్రీనివాస రామానుజన్ దేశానికే ఆదర్శప్రాయుడని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో, మాంటీసోరి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీనివాస రామానుజన్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప గణితశాస్త్రవేత్త అని అన్నారు. రామానుజన్ దేశానికే ఆదర్శప్రాయుడని, నేటి తరానికి గొప్ప మార్గదర్శకులని కొనియాడారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాంటీసోరి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేయాలి

**షాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : సాంకేతిక పద్దతులతో వ్యవసాయం చేయాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ అన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని రేగడిదోస్వాడలో రైతులకు నూనెగింజల సాగు, కూరగాయల సాగు, వరి సాగు, పాడిపరిశ్రమలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతు దేశానికి వెన్నుముక రైతు బాగుంటే దేశం బాగుంటుంద్నారు. సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో భారతీ నూనె గింజల సంస్థ టెక్నిషియన్ నందీశ్వర్, రైతులు మధుసూదన్‌రెడ్డి, చంద్రారెడ్డి, మాధవరెడ్డి, నర్సింహ్మారెడ్డి, మల్లారెడ్డి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. మండలంలోని జిల్లెడు, పీర్జాపూర్, గుంజల్‌పహాడ్ తదితర గ్రామాల్లో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎలాంటి పొర పాట్లకు తావివ్వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం మాజి మం డల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఏపిఎం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 23,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలానికి చెందిన విద్యార్థులు కరాటేలో తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్, చౌదరిగూడ గ్రామానికి చెందిన రాఘవిలు ఛాంపియన్‌లుగా నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులను మాస్టర్ నందు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్‌లు వీరాచారి, విజయ్‌కుమార్, శివకోటి, రమేష్, బాల్‌రాజు తదితరులు ఉన్నారు.



విద్యుత్‌శాఖ సీఎండీకి సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## మెరుగైన విద్యుత్ సేవలు అందించండి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త)** : షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలకు ఎలాంటి విద్యుత్ అసౌకర్యాలు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. సోమవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి, షాద్‌నగర్ ఏడీ సత్యనారాయణ, కొత్తూరు ఏడీ రవీందర్, ఏఈలు రమేష్ గౌడ్, శ్రీధర్, ఈశ్వర్, వినోద్, షణ్ముఖ్ రెడ్డి, రవికుమార్, తదితర సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు మండలాల్లో గల ఆయా గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు సమంజసంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ మెటీరియల్ కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని, రాబోయే వ్యవసాయ సీజన్‌లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని సరిచేయాలన్నారు. ముఖ్యంగా లో వోల్టేజీ సమస్య ఉంటే దానిని అధిగమించాలని తెలిపారు. పట్టణాలు, పల్లెలు ఏ ప్రాంతాల్లోనైనా విద్యుత్ కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ శాఖలో 136 మంది సిబ్బంది అవసరం ఉందని, అయితే 52 మంది మాత్రమే సిబ్బంది ఉన్నారని, మిగతా స్థానాల్లో సిబ్బంది భర్తీకి కృషి చేయాలని విద్యుత్ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబరన, తదితరులు పాల్గొన్నారు.

**సీఎండీని కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో టీజీఎస్‌పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) ముషారఫ్ అలీని కలిసి షాద్‌నగర్ నియోజకవర్గంలో పలు విద్యుత్ సమస్యలపై, విద్యుత్ సిబ్బంది కొరత, నూతన సబ్‌స్టేషన్ ఏర్పాట్లపై, బడ్జెట్ కేటాయింపుపై చర్చించారు. అతి త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తానని సీఎండీ తెలిప్డా

## ఫాతిమా ఐటీఐలో క్రిస్మస్ వేడుకలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సైమన్‌రెడ్డి

**కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** : ఫాతిమా ఐటీఐలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వమించారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమాపూర్ ఫాతిమా ఐటీఐలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఐటీఐ డైరెక్టర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్రొ సైమన్‌రెడ్డి హాజరయ్యారు. ఐటీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు హర్షాతిరేకంగా కొనసాగాయి. వేదికపైపై క్రిస్మస్ కేక్‌కట్ చేసి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫ్రొ.సైమన్‌రెడ్డి మాట్లాడుతూ.... క్రిస్మస్ సందేశం అందరికి సంతోషం, ప్రేమ, సామరస్యాన్ని పంచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా గత కొద్ది రోజులుగా నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు పురస్కారాలను అతిథి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు క్రిస్మస్ సందేశంతో పాటలు, నృత్యాలతో అహుతులను ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో బాల్‌రెడ్డి, యాగరెడ్డి, శేఖర్, నరసింహ, శ్రీకన్య, ఫాతిమారెడ్డి, ఆశోక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23, ప్రభాతవార్త** జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య యాజమాన్యం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులైతే వ్యవసాయదారులుగా ఉన్నారో వారిలో కొంతమందిని పాఠశాలకు ఆహ్వానించి వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రైతులు మన దేశానికి వెన్నెముక వంటి వారు అనే నానుడిని రాతపూర్వకంగా కాకుండా ప్రత్యక్షంగా అట్టి రైతులను పాఠశాలకు ఆహ్వానించి రైతులు పడే శ్రమను విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు తెలియపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ.. అన్నదాతలు అన్నపూర్ణా దేవికి ఆత్మీయ పుత్రుల వంటి వారిని, ధాన్యలక్ష్మీ దీవెనలు పొందే ధన్యజీవులని, వారి కష్టం అందరికీ ఆదర్శమని వారి స్ఫూర్తితో అందరూ కష్టపడే తత్వం నేర్చుకోవాలని తెలియ జేశారు. అలాగే ఎవ్వరూ కూడా ఆహారాన్ని వృధా చేయకూడదని విద్యార్థులకు సూచించారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని విద్యార్థులు పదేపదే వినిపించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యే శంకర్‌కు చంద్రాయన్‌గూడ గ్రామస్థులు వినతి



**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త)** : షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని చంద్రాయన్‌గూడ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా చేయాలని కోరుతూ గ్రామస్థులు సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డిలతో కలిసి గ్రామస్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చంద్రాయన్‌గూడ, బండకుంట తండా, పెద్దకుంట తండాలను కలుపుకొని నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని, ఈ మూడు గ్రామాలలో 1200 మంది జనాభా ఉందని, 800 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం తమ గ్రామం నందిగామ గ్రామ పంచాయతీ పరిధజలో ఉందని, పెన్షన్లతో పాటు ఇతర అవసరాల కోసం రెండు కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తుందని అన్నారు. కావున ప్రభుత్వం స్పందించి చంద్రాయన్‌గూడ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శంకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సానుకూలంగా స్పందిస్తూ చంద్రాయన్‌గూడ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామస్థులు బూర్గుల మోహన్ రెడ్డి, ఎం.సుధాకర్ రెడ్డి జి.యాదిరెడ్డి, నర్సింలు గౌడ్, ఎం.యాదిరెడ్డి, డి.శ్రీశైలం యాదవ్, డి.రామస్వామి, జి.మాధవరెడ్డి, నరసింహారెడ్డి, చెన్నారెడ్డి, జగన్, రమేష్, రామకృష్ణ, మహేందర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, అంజిరెడ్డి, మహేందర్, తదితరులు ఉన్నారు.



రైతు గోవిందరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

## అన్నధాత సుబిక్షంగా ఉండాలి

**నవాబుపేట డిసెంబరు 23,ప్రభాతవార్త** : దేశానికి అన్నం పెడుతున్న ప్రతీరైతు కుటుంబం సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలో రైతు దినోత్సవం సందర్బంగా పలువురు రైతులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని కష్టాలను తాను మోస్తు ఇతరులకు సాయంచేసే గోప్పవారు రైతులని వారినీ ప్రతీ పౌరుడు విధిగా గౌరవించాలని వారు అన్నారు. వారి కుటుంబాలు సుభిక్షంగా ఉండాలని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి శేఖర్, నాయకులు ఇక్బాల్, ప్రభాకర్‌రెడ్డి, ఏనుగుల నర్సింహారెడ్డి, సంమేశ్వర్, శివప్రసాద్, యూసూఫ్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వే



గేటువనంపల్లిలో నిర్వహిస్తున్న సర్వే

**నవాబుపేట డిసెంబర్ 23,ప్రభాతవార్త** : మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే చురుకుగా నిర్వహిస్తున్నారు. సోమవారం కూడా మండలంలోని ఆయా గ్రామాల్లో ఇళ్ళ కోసం ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తరుణంలో ధరఖాస్తులపై విచారణ వడివడిగా కొనసాగుతున్నది. అయితే ఇంటి నిర్మాణానికీ కావాల్సిన ఖాళీ స్థలం లేని వారు అర్హులైనప్పటికీ స్థలం లేకపోవడం కోనుగోలు చేసే స్తోమత లేకపోవడం లాంటి సమస్యలు అధికారులకు ఎదురవుతున్నాయి. స్థలం లేని, కొనలేని వారు అర్హులుగా ఉన్నా ఈ సమస్య ఇబ్బందిగా మారింది. ఈ నేపత్యంలో నిలువనీడలేని వారుగా వారు మిగిలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుతోంది. ఈ లాంటి వారికీ ఇళ్ళ స్థలం కోసం కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. గ్రామ కంఠంలో ఖాళీ స్థలలాలను గుర్తించి స్థలంలేని వారికీ కెటాయించి ఇళ్ళు నిర్మించుకునేందుకూ ప్రభుత్వం కృషిచేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఫ్రీబస్ ఎంతో బాగుంది..!

### ఎమ్మెల్యే ముందు సంతృప్తి వ్యక్తం చేసిన గిరిజన మహిళ



బండగుంట తండాలో ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న గిరిజన మహిళల నాను

**నందిగామ డిసెంబరు 23 ప్రభాతవార్త** ప్రభుత్వం ఇచ్చిన ఫ్రీబస్ చాల బాగుంది. నాకు భూమి బుట్ట లేదు.. పిల్లా జిల్లా లేరు. ఫ్రీ బసు, 500 గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంట్ ఇచ్చారు. నాకు ఇల్లు లేదు..ఇందిరమ్మఇల్లు మంజూరు చేయండి అని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను బండగుంటతండ గిరిజన మహిళ నాను మొరపెట్టుకుంది. ఎంతో బాధతో అడిగిన గిరిజన మహిళ మాటలు విని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇంద్రమ్మ ఇల్లు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీ ఓ తేజసింగ్, పంచా యతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్మ నర్సింహులు, గిరిజన నాయకులు బద్రునాయక్, శ్రీను నాయక్, రత్నమ్మ, జంకు తదితరులున్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ



నందిగామలో పడిపూజలో కాంగ్రెస్ నేత జంగయ్య గౌడ్

**నందిగామ డిసెంబర్ 23 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సాగింది. నందిగామ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బంట్రుపు జంగయ్య గౌడ్ అయ్యప్ప మహాపడిపూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి దేపల్లె అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సాగిన ఈ మహాపడిపూజ ఆద్యాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ రామన్న, మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్, తుమ్మల నరసింహులు యాదవ్, ఎశ్రీకాంత్ గౌడ్, బంద్రపు లింగం గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, సోమసూరి, కొంచెం సంతోష్, ఎర్ర రవికుమార్, శివ గళ్ళ సుమన్, పిట్టల రాములు, ఇంకిరాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను సన్మానించిన దిశ కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

**వికారాబాద్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వికారాబాద్ మార్కెట్ యార్డులో రైతులను దిశ కమిటీ మెంబర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు లేనిదే రాజ్యం లేదని, రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను తేవడం జరిగిందన్నారు. రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాదించాలని తెలిపారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయంలో సాంకితకతను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పు అమర్ నాద్, కన్వీనర్ మోహన్ రెడ్డి, జాయింట్ కన్వీనర్ రాఘవేందర్ పాల్గొన్నారు.


తలకొండపల్లిలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## గత ప్రభుత్వం రైతుబంధు డబ్బులు దుర్వినియోగం
### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి డిసెంబరు 23 : ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలోని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతుల పేరిట రైతుబంధు డబ్బులు దుర్వినియోగం చేసిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులందరికీ మేలు చేకూర్చే విధంగా పకడ్బం దీగా రైతులందరికీ రుణమాఫీ చేసిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల కేంద్రంలోనిదేవకీ గార్డెన్లో తాసిల్దార్ నాగార్జున అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం రైతు బంద్ పేరుతో భూస్వాములకు, గుట్టలకు, చెట్లకు నిరుపయోగంగా ఉన్న భూములకు సైతం రైతుబంధు డబ్బులు ఇచ్చి పెద్ద ఎత్తున జలపై భారంపడే విధంగా చేసిందని ఆయన అన్నారు. అనంతరం మండలానికి మంజూరైన 78 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ సంతోష్, ఆర్ఐ మంజుల, కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా, అజీమ్ , శ్యామ్సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేన్ రెడ్డి, రమేష్ యాదవ్, అంజయ్య యాదయ్య పాల్గొన్నారు.

## సీపీఎం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి
### సీపీఎం ఫరూఖ్‌నగర్ మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్

**షాద్‌నగర్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేఖ విధానాలపై షాద్‌నగర్ డివిజన్ మహాసభలో చర్చించి రాబోయే కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహించే విధంగా ఈ మహాసభల్లో చర్చించి అనేక తీర్మాణాలు చేయనున్నట్లు సీపీఎం ఫరూఖ్‌నగర్ మండల కన్వీనర్ ఈశ్వర్ నాయక్ తెలిపారు. కేంద్రంలో బీజేపీ 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై తీవ్రమైన భారాలు వేస్తూ రైతు సమస్యలను పట్టించుకోకుండా కార్మిక చట్టాలను తగ్గిస్తూ ప్రజలపైన విపరీతమైన భారాలు మోపుతూ, నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ నేటికీ ఆరు గ్యారెంటీలు ఎక్కడా అమలు కావడం లేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, రాబోయే కాలంలో ఇటువంటి సమస్యలపై ఈ డివిజన్ మహాసభలో చర్చించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

**షాద్‌నగర్, డిసెంబరు 22 ప్రభాతవార్త :** షాద్‌నగర్ బీజేపీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కూతురు సాత్విక జన్మదినం సందర్భంగా పట్ట ణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు దాత శ్రీవర్ధన్ రెడ్డి, ఆయన కుటుంబం సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కక్కు నూరి వెంకటేష్ గుప్త, చాట్ల వెంకటేష్, వంశీ కృష్ణ, హరిభూషన్, గజ్జెల ప్రవీణ్, శంకర్ నాయక్, మల్చలం రమేష్, కుదుముల బాల్‌రా జ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, రేటికల్ నందీ శ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, వెంకట్‌రాంరెడ్డి, చేగు వేణుగోపాల్, మల్చలం మురళీ, కోటిలింగం, వెంకటేష్, వీరేష్, జైహింద్ రెడ్డి, సిటీకేబుల్ వెంకట్ రెడ్డి, శ్రీను, పాండు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు కృషి
### స్థానికులతో కలిసి బోరు వేసే ప్రయత్నం
### అడ్డుకున్న గ్రామ యువకులు


బోరు వేస్తుండగా అడ్డుకుంటున్న యువకులు

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల రెవెన్యూ పరిధిలోని గల సర్వే నెం.228, 229 లో గల 4-26 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమిస్తున్నారని నేరెళ్ల చెరువు గ్రామ యువకులు గత కొన్ని రోజులుగా అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ ఆ భూమిని కాపాడుకోవాలని నిరంతరం పోరాడుతున్నారు. డిసెంబరు 12న సదరు భూమిలో బోరు వేస్తుండగా తహసీల్దార్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, గ్రామ యువకులు అడ్డుకొని వాహనాలను పంపించినట్లు గ్రామస్థులు తెలిపారు. అనంతరం డిసెంబర్ 19న స్థానిక తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, సదరు ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. అయితే సోమవారం ఆ భూమిపై పట్టు కోసం కొంత మంది స్థానికులతో కలిసి మళ్లీ బోరు వేసే వాహనాలను తీసుకొచ్చి బోరు వేస్తుండగా యువకులు అడ్డుకొని ఫరూఖ్‌నగర్ తహసీల్దార్, ఆర్డీవోలకు ఫోన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక వీఆర్ఏ వచ్చి బోరు వేయడాన్ని నిలిపివేశారు. స్థానికేతరులు ప్రభుత్వ భూమిపై కన్నేసి సదరు భూమి తమదేనని కాగితాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని, దీనికి కొందరు స్థానికులు మద్దతుగా నిలవడం విడ్డూరంగా ఉందని గ్రామస్థులు తెలిపారు. తక్షణమే అధికారులు విచారణ జరిపి భూమిని కాపాడాలని, ఆక్రమణదారులను శిక్షించాలని వారు కోరారు.

**మోతీలాల్ ఓస్వాల్ వార్షిక సంపద సృష్టి అధ్యయనం**

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మోతీలాల్ ఓస్వాల్ 29వ వార్షిక సంపద సృష్టి అధ్యయనం ప్రకటించింది. ప్రతి సంవత్సరం 29 సంవత్సరాలుగా మోతీలాల్ ఓస్వాల్ గ్రూప్‌చైర్మన్ మిస్టర్ రామ్దియో అగర్వాల్ వార్షిక క్రియేషన్ స్టడీని కమిషనన్ చేస్తున్నారు.

**బుకింగ్స్‌లో టాప్‌లో నిలిచిన హైదరాబాద్**

బుక్‌మై షో ఇయర్ ఎండ్ ర్యాప్ ఈ సంవత్సరం కీలక ధోరణులను హైలైట్ చేస్తుంది. వెడితెరపై సినిమా పునరుజ్జీవనం లైవ్ ఎంటర్టైన్మెంట్ ఉజ్వల పెరుగుదల బుక్ మై షోట్టీమ్‌లో గ్లోబల్ స్టారీ టెల్లింగ్ ల్యాండ్ స్కేప్‌ను జరుపుకుంటుంది.



## ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాత వార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులకు చైర్మన్ చెక్కులను పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన వారిలో ఎస్. దినేశ్‌కు 39 వేలు, పూర్ణచందర్‌కు 12 వేల 500, మలన్‌కు 27 వేలు, హైమావతికి 60 వేలు, రమేశ్ గుప్తాకు 12 వేల 500 రూపాయలు, శ్రీధర్‌కు 34 వేల 500 రూపాయలు, నానావత్ శంకర్‌కు 21 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించే చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, నాయకులు నర్రీ కాశయ్య, బైర ఐలయ్య, మీసాల రాజేశ్, రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

**ఆర్‌జికేలో నిర్మాణంలో ఉన్న డ్వాక్రా భవన పనులను పరిశీలించిన చైర్మన్**

పోచారం మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీ 7 వ వార్డులో నిర్మాణంలో ఉన్న డ్వాక్రా భవన అదనపు గది నిర్మాణ పనులను చైర్మన్ కొండల్ రెడ్డి సోమవారం పరిశీలించారు. దాదాపు 15 లక్షల నిధులతో నిర్మిస్తున్న నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, సూపర్‌వైజర్ చైతన్య గుత్తేదారు సుబాశ్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం



**శంకర్‌పల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పల్లెల్లోనే బూత్ స్థాయి నుంచి భారతీయ జనతా పార్టీ బలోపేతం చేద్దామని ఆ పార్టీ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బసగళ్ల రాములు గౌడ్ అన్నారు. మండల పరిధిని మహారాజ్ పేట్, దొంతాన్ పల్లి గ్రామాలలో బీజేపీ బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించి కమిటీ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. మహారాజ్ పేట్ బూత్ కమిటీ అధ్యక్షులుగా కుమార్, దాస్, దొంతాన్ పల్లి గ్రామ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాములుగౌడ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బూత్ కమిటీ పటిష్టంగా ఉంటే పార్టీ బలంగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పల్లెల్లో పార్టీని బలవృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తి చాల అవసరం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని మరియారాణి స్కూల్ ఆవరణలో తెలంగాణ చౌక్ బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ జాతీయ చౌక్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఈతరం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరమని, ఒలంపిక్ క్రీడగా గుర్తింపు ఉన్న చౌక్ బాల్ పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు, క్రీడల పట్ల మంచి క్రీడా స్ఫూర్తి వస్తుందని క్రీడాకారులకు సూచించారు. ఇలాంటి పోటీలను నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, నేతలు అగ్గనూరు బస్వం, తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, కొమ్ము కృష్ణ, నర్సింహులు, ముబారక్ అలీ ఖాన్, రాజేష్ గౌడ్, సాయి వంశీ, అందె శ్రీకాంత్, కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, అక్రమ్, కెకె కృష్ణ, రాహుల్, అనిల్, రవి తేజ,పాల్గొన్నారు.

## గ్రామానికి వెళ్లే రోడ్డు పునర్నిర్మించకుంటే..
### ఫామ్ హౌస్‌కు వెళ్లే రోడ్డు పనులను అడ్డుకుంటాం
### కొత్వాల్ గూడ గ్రామస్తుల హెచ్చరిక



**శంషాబాద్. డిసెంబర్ 23. ప్రభాతవార్త.** అడుగడుగునా గుంతల మయంగా మారిన కోత్వాల్ గూడ ప్రధాన రహదారిని నిర్మించ నీ పక్షంలో బడా బాబుల ఫామ్ హౌస్ కోసం నిర్మిస్తున్న రోడ్డు పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు. హిమాయత్ సాగర్ నుండి బడా బాబులు నిర్మించుకుంటున్న ఫామ్ హౌస్ లకు వెళ్లే రహదారి పై బిజెపి. టిఆర్ఎస్. కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆందోళన చేశారు. శంషాబాద్ నుండి ఎయిర్ పోర్ట్ కాలనీ మీదుగా కోత్వాలు గూడ కు వెళ్లే రహదారి అద్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కె. రాజిరెడ్డి. టిఆర్ఎస్ నాయకుడు గుంటి చరణ్. మాజీ ఉప సర్పంచ్ పత్తి నర్సింగరావు. ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు అద్వానంగా మారి ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5000 మంది గ్రామస్తులు ప్రతిరోజు ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని అన్నారు. బడా బాబులు ఉంటున్న ఫామ్ హౌస్ ల కోసం ప్రత్యేకంగా మూడు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి రోడ్డు నిర్మిస్తే తమకు ఏమాత్రం అభ్యంతరం లేదని ముందు తమ గ్రామానికి రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరేందర్. అంజయ్య. యాదయ్య. మహిపాల్. నాగరాజు. మాణిక్ రెడ్డి. సుధాకర్ రెడ్డి. శ్రీనివాస్ యాదవ్. కృష్ణారెడ్డి. సురేష్. మహిపాల్ రెడ్డి. శ్రీనివాస్. శివకుమార్. జగదీష్ చారి తదితరులు పాల్గొన్నారు.




క్రిస్టమస్ వేడుకల సందర్భంగా కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## అవధులు లేని త్యాగం.. మానవాళికి క్రీస్తు సందేశం
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** శత్రువులను కూడా ప్రేమతో క్షమించాలని చెప్పిన దయామయుడు ఏసుక్రీస్తు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్‌లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. సంస్థ నిర్వాహకుడు గీతా థామస్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ జీసెస్ మహా త్యాగానికి ప్రతీక అని, సాటివారి పట్ల ప్రేమ, అవధులు లేని త్యాగం మానవాళికి క్రీస్తు సందేశం ఇదేనని అన్నారు. ప్రతి ఏడాది జరుగుతున్న క్రిస్టమస్ వేడుకలు ప్రజలకు ఒక మంచి సందేశాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఏసుక్రీస్తు మార్గంలోనే ఫౌండేషన్ నిర్వాహకులు వెళ్తున్నారని, సర్వమానవాళిని ప్రేమిస్తూ ఎంతో మంది అనాథలు, అభాగ్యులను చేరదీస్తున్నారని ఎమ్మెల్యే అభినందించారు. క్రిస్టమస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి నిర్వాహకుడు గీతా థామస్‌కు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ముబారక్, రవీందర్ రెడ్డి, ఇబ్రహీం, బచ్చలి నరేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదే కాదు.. రైఫిల్ షూటర్ కూడ..
### షాద్‌నగర్ సీనియర్ న్యాయవాది రజాక్ హుస్సేన్‌కు సిల్వర్ మెడల్

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** న్యాయవాద వృత్తిలోనే కాదు.. రైఫిల్ ఫైరింగ్‌లో కూడా తానేమిటో నిరూపించుకున్నారు ఓ సీనియర్ న్యాయవాది. న్యాయవాద వృత్తిలో బిఈజగా ఉంటూనే తనకు ఇష్టమైన షూటింగ్‌లో తన ప్రతిభను చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది రజాక్ హుస్సేన్ జాతీయస్థాయిలో జరిగిన షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో వెండి పథకాన్ని అందుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్‌లో జరుగుతున్న 67వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజాక్ హుస్సేన్ తన ప్రతిభ చాటారు. 50 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని రజాక్ హుస్సేన్ రైఫిల్ షూటింగ్‌లో చేధించారు. ఆయన సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నారు. డిసెంబర్ 18 నుండి 22 వ తేదీ వరకు జరిగే ఈ 67వ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో షాద్‌నగర్ నుండి సీనియర్ న్యాయవాది రజాక్ హుస్సేన్ ఎంపికయ్యారు. 50 మీటర్ల లక్ష్యాన్ని చేధించడంతో రజాక్ హుస్సేన్ వెండి పథకాన్ని అందుకోవడం విశేషం.

## హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో వంగూరి గంగిరెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** పుస్తకం పట్ల అభిరుచిని కలిగించడం, పుస్తక ప్రేమికులకు ఒకేచోట సకల పుస్తకాలను అందుబాటులో వుంచడానికి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ గార్డెన్స్‌లో ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం బుక్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ 19వ తేదీన ప్రారంభమైంది. షాద్‌నగర్ ప్రాంత ప్రముఖ కవి రచయిత వంగూరి గంగిరెడ్డి ఆదివారం రాత్రి పుస్తక పండగను సందర్శించారు. బుక్ ఫెయిర్‌లో ఆవిష్కరించిన ఎరుపురంగు బురద అనే పుస్తకంపై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. బుక్ ఫెయిర్ నిర్వహణ సంఘం అధ్యక్షుడు యాకూబ్, తెలంగాణ సాహిత్య అకా డమీ కార్యదర్శి బాలచారి, ప్రముఖ రచయిత నాళేశ్వరం శంకర్, ప్రముఖ రచయిత్రి కొల్లాపూర్ విమలకు తాను రచించిన వంగూరి వాచకం పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వంగూరి గంగిరెడ్డితో పాటు ప్రముఖ కవి, రచయిత గంటా మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.


వంగూరి వాచకం పుస్తకాన్ని అందజేస్తున్న వంగూరి గంగిరెడ్డి

## అట్టహాసంగా ప్రారంభమైన జూనియర్ ప్రీమియర్ లిగ్ క్రికెట్ టోర్నమెంట్



**శంషాబాద్, డిసెంబర్ 23. ప్రభాతవార్త.** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తొండుపల్లి ఎం.పి.ఎస్. గ్రౌండ్ లో తెలంగాణ జూనియర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను సోమవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 8 జట్లు పాల్గొన్నాయి . రాష్ట్రంలోని అదిలాబాద్. ఆర్మూర్. తాండూర్. మహబూబ్ నగర్. నిర్మల్. రంగారెడ్డి. హైదరాబాద్..నాథేడ్ జిల్లాల జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నాయి . 11వ వార్డ్ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్.. వి ఎస్ డెవలపర్స్. వేణుమాధవరెడ్డి శ్రీనివాస్ గౌడ్. బిజెపి నాయకుడు కొండ పరమేష్ గౌడ్. పేదిరిపాటి ప్రవీణ్ గౌడ్ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కొండ. ప్రవీణ్ గౌడ్. బంగారం కుమార్.బొమ్మిరెడ్డి. పున్నారెడ్డి. అమిత్ డొకోవత్ ఏకే 47 ఫోర్స్ ఎంఎస్ స్పోర్ట్స్ కోడూరి సురేందర్ స్పాన్సర్లుగా వ్యవహరించారు.దొడ్డ పెంటయ్య. కొండదర్శన్. రేనట్ల అశోక్. విశ్వనాథం. కొండా శంకర్.రమేష్. కొండరాజు. ఆర్. రమేష్ నాగరాజ్. రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హాజీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే


హాజీపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, డిసెంబరు 22 (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజీపల్లి గ్రామంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన ఏపూరి అంజమ్మ, ఇసునాతి స్వరూప ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులను గుర్తించి ప్రతి ఒక్క పేదవాడిని ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, పేదింటి కల నెరవేరుతుందని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుల రామప్ప, ఉపాధ్యక్షుడు కార్కొండ నవీన్ కుమార్, ఎర్ర శంకర్, విష్ణు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సరిత, అఖిల, మౌనిక, స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు, బీసీ సెల్ అధ్యక్షుడు బసప్ప తదితరులు పాల్గొన్నారు.


కృష్ణయాదవ్‌ను అభినందిస్తున్న టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## బంగారు తెలంగాణ కాంగ్రెస్ తోనే సాధ్యం
### టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, డిసెంబర్23, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర టాస్క్ సిఓఓ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా విజయం సాధించిన దుద్దు కృష్ణయాదవ్‌ను సుంకిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కృష్ణయాదవ్ మర్యాదపూర్వకంగా టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని కలుసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి పనిచేయాలని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు జంతుక రాజు, తోట శ్రీను, పాతకోట రాజు, కొండల్ రెడ్డి తదితరులున్నారు. ఫోటోరైటప్.ఏజిఎల్2.ఆమనగల్లులో పీవీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా పివి నరసింహారావు వర్ధంతి


విద్యార్థులతో కలిసి పీవీ వర్ధంతి జరుపుకుంటున్న ఎండీ ఫరీద్

**ఆమనగల్లు డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అమనగల్లు పట్టణంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెలగమళ్ళ జగన్ అమనగల్లు పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకలకు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. రాజీవ్ చౌరస్తాలో పివి నరసింహారావు చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పివి నరసింహారావు పాలన తీరుపై జగన్, మానయ్యలు కొనియాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వస్పుల శ్రీకాంత్, గాజుల సురేష్,ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, నేనావత్ విజయ్, మాజీ ఉప సర్పంచ్ అంజన్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఫరీద్, హలీం, అలీ హమ్మద్, రఫీ, సలీం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో.....**

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి వేడుకలను స్థానిక ఎన్ఎస్‌యూఐ ఘనంగా జరుపుకుంది. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండి ఫరీద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఎన్ఎస్‌యూఐ శ్రేణులతో కలిసి పీవీ చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు సలీం, ఆకాష్, మనీ కిరణ్, పవన్ తదితరులు ఉన్నారు.

## రైతుతోనే దేశం సుభిక్షం
### డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా


రైతు దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వెంకటేశ్‌గుప్త, రైతులు

**ఆమనగల్లు, డిసెంబర్ 23, ప్రభాత వార్త:** రైతు అభివృద్ధి చెందితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, ప్రభుత్వాలు ఎల్లవేళలా రైతుకు వెన్నెదన్నుగా ఉండాలని డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని, రైతును రాజును చేసేందుకు పాలకులు ప్రాధాన్యతనివ్వాలని, అన్నదాతల సంక్షేమానికి పాటుపడాలని ఆయన వివరించారు. ఆమనగల్లు సింగిల్ విండో కార్యాలయం వద్ద పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య, పిఏసిఎస్ డైరెక్టర్స్, రైతులతో కలిసి చైర్మన్ వెంకటేష్ గుప్తా రైతు దినోత్సవ ప్రత్యేక కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా రైతును గౌరవిస్తూ పలువురు అన్నదాతలను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు శ్రీ పాల్, ధోల్యా నాయక్, వెంకటేష్, నాయకులు రైతులు యాదయ్య, జంగయ్య, గన్యా, రూప్ సింగ్, రాజేష్, యాదమ్మ, రాములమ్మ, సీఈఓ దేవేందర్, సిబ్బంది మహేష్, సురేష్, అల్లాజి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


నివాళులు అర్పిస్తున్న గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, డిసెంబర్23, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంగలి రఘు మాతృమూర్తి ఎంగలి సుశీల ఈమధ్య కన్నుమూసారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సుశీల చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఎంగలి బాలకృష్ణ, యాదగిరి, శ్రీను, రఘు, ఎంగలి రమేశ్‌తోపాటు ఇతర కుటుంబాలను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నేనావత్ పత్యనాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల రాములుయాదవ్, వడ్డె వెంకటేశ్, వస్పుల సాయిలు, ఎంగలి శ్రీధర్, లండం యాదయ్య, గుడ్డేటి మహేశ్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## మహిళా మృతదేహం చెరువులో లభ్యం

**కొత్తూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలో ఉన్న ఫాతిమపూర్ గ్రామానికి చెందిన దండుగుల సంతోష(28) మహిళ గల్లంతైన ఘటన విషాదమైంది. గురువారం నుండి కనిపించకపోవడంతో ఆమె తల్లి వడ్డే శతమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కొత్తూర్ పోలీసులు విచారణ చేపట్టారు. సోమవారం ఎస్సై బి.వెంకటేష్ నేతృత్వంలో కొనసాగించిన దర్యాప్తులో ఫాతిమాపూర్‌లోని గోదుమకుంట చెరువులో ఒక మహిళా మృతదేహం లభ్యమైంది. స్థానికుల సహాయంతో శవాన్ని బయటికి తీసి, కుటుంబ సభ్యులకు చూపించగా, అదే దండుగుల సంతోషదిగా గుర్తించారు. పోలీసుల విచారణలో దండుగుల సంతోష చిన్నతనంలోనే టీబీతో బాధపడుతూ ఉండటంతో అమెకు పెళ్లి కాలేదు. గతంలో ముగ్గురితో సహజీవనం చేసిన ఆవమె చివరికి జీవితంపై విరక్తి చెందినట్లు తెలుస్తుంది. ఆమె ఫాతిమపూర్‌లోని సుధాకర్‌రెడ్డి వద్ద పని చేస్తుండగా చనిపోతానని చెప్పి, తన కొడుకును ఇంట్లో వదిలి శనివారం తెల్లవారుజామున చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లయితే పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో స్పష్ట మైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు.